

## టీడీపీకి మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం

- బీసీ ప్రజలతో మమేకమైన ఎరిక్షన్ బాబు
- ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రి దేవినేని ఉమ


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మే : 06 సోమవారం సంపుటి : 28 సంచిక : 109


# గుంట లో పడిన మా'గుంట'..!



- మాగుంట జేబులు చూస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- రెండు లక్షల మెజారిటీ తో గెలిచిన చోటే గెలుపు కోసం పోరాటం

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

2019 ఎన్నికల్లో ఆయన విజయం ఒక సువర్ణ అధ్యాయం.ఐదు సంవత్సరాల తరువాత 2024 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం చెమటోడ్చాల్సిన పరిస్థితి. 2019కి ముందు ఆయన టిడిపిలో జాతీయ ఉపాధ్యక్షుడు. అంతటి పదవిని, అంతటి గుర్తింపును వదులుకొని వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019 ఎన్నికల్లో రెండు లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ఆయనే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎంపీ గా ఆయన మంచి గుర్తింపు పొందారు.ఆ తర్వాత క్రమక్రమంగా మా గుంటకు, సిఎం జగన్ మోహన్ రెడ్డి కి దూరం పెరిగింది.ఎదురు పడ్డా సిఎం ముఖం చాటేసిన వైనం తెలిసిందే.చివరి వరకు మరోసారి ఎంపీ సీటు తనకే ఇస్తారని మాగుంట భావించినప్పటికీ, ఆయన ఆశలు అడియాశలు అయ్యాయి.జగన్ ఎందుకో కానీ మాగుంట ను పూర్తిగా దూరంగా ఉంచారు. అంతేకాదు గిద్దలూరు ఎమ్మెల్యే గా ఉన్న అన్నా రాంబాబు తో, మాగుంట శ్రీనివాసులు రెడ్డి పై విమర్శలు చేయించారు. మూడు దశాబ్దాలుగా ఒంగోలు జిల్లాను ఏలుతున్న మాగుంట కుటుంబం, ఈ జిల్లాకు ఏమి చేసిందో చెప్పాలి అంటూ అన్నా రాంబాబు పత్రికా ముఖంగా ప్రశ్నించారు.దీంతో చాలామంది నిజమే మాగుంట మనకేం చేశారంటూ అంతర్మధనం లో పడ్డారు. ఇక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారాలు మూసేశారు అని అర్థం చేసుకున్న మాగుంట, చంద్రబాబుకు దగ్గరయి, తిరిగి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా టిడిపి నుండి బరిలో దిగారు. నిజానికి మాగుంట కుమారుడు రాఘవరెడ్డికి తొలుత సీటు ఇద్దామనుకున్నా, ఆయన మీద లిక్కర్‌కేసు ఉండడంతో ఎందుకైనా మంచిదని శ్రీనివాసులు రెడ్డికి అవకాశం ఇచ్చారు చంద్రబాబు. ఒంగోలు పార్లమెంటు బేసిగ్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుకూలమైన వాతావరణంలో ఉంటుంది. గతంలో మాగుంటవైఎస్ఆర్ సిపి లో చేసిన రాజకీయాలకు, ఇప్పుడు టిడిపిలో చేస్తున్న రాజకీయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థులకు అధిష్టానం చెప్పినంత ఇచ్చినా, ఇవ్వకున్నా పని జరిగిపోయింది.కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు అధిష్టానం చెప్పినంత ఇస్తేనే ముందుకు పోగలము, లేకుంటే మా వాళ్ల కాదు అంటూ చేతులెత్తేస్తుండడం గమనించాల్సిన విషయం.ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ,దాదాపు 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఊహించిన దానికన్నా కాస్తా ఎక్కువగానే పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది.అది కూడా ఓటర్లకు తామే పంచుతాం డబ్బులు ఇవ్వండి చాలు అంటూ ఎమ్మెల్యే అభ్యర్థుల అనుచరులు, ఎంపీ మాగుంట అనుచరులను డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఏమి చేయాలో పాలుబోక మాగుంట తల పట్టుకుంటున్నట్లు వినికిడి. ఇప్పటికే ప్రచారంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేయలేక మౌనంగా ఉండాల్సిన పరిస్థితి ఒకవైపు ఉంటే, అక్కడిలా కాక ఇక్కడ ఇస్తావా చస్తావా అంటున్న అభ్యర్థుల అనుచరుల ఆగడాలు మరోవైపు ఆయన్ను వెంటాడుతున్నాయని మాగుంట అనుచర వర్గం వాపోతుంది. నిన్న మొన్నటి వరకు తాను ఎంపీగా ఉండడంతో, వైకాపా లోని కొందరు నాయకులు టీడీపీ ఎంపీ గా బరిలో ఉన్న తనకు అండగా ఉంటారని మాగుంట భావించారు. అయితే విషయం పసిగట్టిన వైకాపా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నేరుగా జగన్ తోనే పంచాయతీ పెట్టారని విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో జగన్ కీలకమైన నేతలతో మాట్లాడి విషయాన్ని సెట్ చేశారని, దీంతో మాగుంట ఆశల మీద నీళ్లు పోసినట్లయింది. గెలవడం లక్ష్యంగా తీసుకున్న మాగుంట, ఇప్పటికే రెండు సార్లు చంద్రబాబు ను జిల్లా కు తీసుకు రావడం,

2 లో

## వైకాపా అభ్యర్ధులకు మద్దతునిచ్చి అండగా నిలవండి







- కొండేపల్లి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

అగ్ని న్యూస్,మార్కాపురం:వైకాపా అభ్యర్థులకు మద్దతునిచ్చి అండగా నిలవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కోరారు.ఇంటింటి ప్రచారంలోభాగంగా ఆదివారం కొండేపల్లి గ్రామం ఎస్సీ పాలెం వచ్చిన సందర్భంగా ఆయనకు స్థానికులు పూలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ 1983 నుండి నేను కేపీ కొండారెడ్డి దగ్గర శిష్యుడిని అని,

2 లో

## ఒక అవకాశం రెండు ప్రయోజనాలు

- కందుల నారాయణరెడ్డి





2 లో

## గుంట లో పడిన మా'గుంట'..!

మొదటి పేజీ తరువాయి

పవన్ కళ్యాణ్ ని ఒకసారి జిల్లా కు తీసుకు రావడంజరిగింది. అయినా గెలుపు లెక్కలు అందక, ఎమ్మెల్యే అభ్యర్థుల డిమాండ్ లను నెరవేర్చలేక సతమతమవుతున్నారు అని ఆయన అనుచరులు గుసగుసలాడుకుంటున్నారు. మొత్తం మీద ఎందుకు పడ్డాను రా ఈ గుంటలో అని మాగుంట ఆవేదన చెందుతున్నారు అని సమాచారం .

## వైకాపా అభ్యర్థులకు మద్దతునిచ్చి అండగా నిలవండి

మొదటి పేజీ తరువాయి

కొండేపల్లి గ్రామ ప్రజలందరూ తనకు మద్దతు ఇచ్చి అన్నా వెంకట రాంబాబు అనే నాకు ఫ్యాన్ గుర్తుపై ఒక ఓటు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మరో ఓటు ఈ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొండేపల్లి గ్రామ పెద్ద కుందూరు చిన్న వెంకటరెడ్డి, సర్పంచ్, మాజీ సర్పంచ్ లు, కొండేపల్లి గ్రామ సచివాలయ కన్వీనర్ లుంజల శేఖర్, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక అవకాశం రెండు ప్రయోజనాలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: తనకు ఒక అవకాశం ఇస్తే రెండు ప్రయోజనాలు కలిగేలా చూస్తానని, నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం , చిన్నారికట్ల,పెదారికట్ల పంచాయతీ లలో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడబోతుందని మార్కాపురం నియోజకవర్గంలో ఒక్క ఛాన్స్ నాకు ఇస్తే మార్కాపురం జిల్లాను సాధించి తెస్తానని తద్వారారైతులు, వ్యాపార వర్గాలు అభివృద్ధి చెందుతారని , యువతకు ఉద్యోగాలు విరివిగా లభిస్తాయన్నారు. వచ్చే రెండు సంవత్సరాలలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మార్కాపురం నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్లు అందించి రైతులకళ్లల్లో ఆనందం నింపుతానని అన్నారు.తమ ప్రభుత్వంలో బీసీలు ఎస్సీలు ఎస్టీల లకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి నిధి కింద సంవత్సరానికి 20వేల రూపాయలు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు , బిసి సోదరుల సంరక్షణకు కొత్త చట్టం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు, ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పలు వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో పొదిలి మండలంలోని మల్లవరం గ్రామం కు చెందిన విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి బోయిన నరసింహారావుయాదవ్ వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కొన్నాలపల్లి గ్రామం చెందిన వైసిపి పార్టీ కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో కందులనారాయణరెడ్డి సమక్షంలో చేరారు. కొనకనమెట్ల మండలంలోని సిద్దవరం గ్రామం కు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బారా ఇమామ్ అతని అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే గ్రామంలో చెందిన నలబారి మోహన్రావు ఆధ్వర్యంలో 15 పద్మశాలి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రెండు విశ్వబ్రాహ్మణ కుటుంబాలు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు.పొదిలి లోని జువ్వలేరు గ్రామంలో కందుల విగ్నేష్ రెడ్డి సమక్షంలో 20 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

## టీడీపీకి మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:బీసీల రక్షణ కోసం బీసీ చట్టం ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి, రాష్ట్ర టీడీపీ నాయకులు దేవినేని ఉమా మహేశ్వర రావు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టిడిపి కూటమికి మద్దతు తెలుపుతూ సమావేశం నిర్వహించారు.బీసీల పార్టీ టిడిపి అని, బీసీలకు తెలుగుదేశం పార్టీలోనే న్యాయం చేకూరిందని టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర,బిసి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.





## మీలో ఒక్కరిగా, మీ అడుగు జాడల్లో నడుస్తా....!

### - గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా ...!

అగ్ని న్యూస్, కంభం: ప్రజలకి ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, అవకాశం కల్పించండని,మీలో ఒక్కరిగా మీ అడుగుజాడల్లో నడుస్తూ గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం బెస్తవారిపేట మండలంలో వరుసగా 3వ రోజు రెట్లపల్లి, సలకలవీడు,కలగట్ల,గంగెద్దులకాలనీ, కొత్త, పాత మల్లాపురం,యస్.సి పాలెం, చింతలపాలెం, గొట్లంమిల్లు,ఒందుట్ల పందిళ్లపల్లె,పెంచికలపాడు గ్రామాలలోని పలు వీధుల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన పథకాల గురించి వివరించారు.నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ నాగార్జునను , ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రధానమంత్రి మోదీ ఫోటో లేదన్నారు.మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ నాయకులు మ్యానిఫెస్టో పేపరును కూడా పట్టుకునేందుకు ఇష్టపడలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన పథకాలను కేంద్ర ప్రభుత్వమే నమ్మలేదన్నారు. ఇక ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు.చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు, అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన జగనన్ననూ మళ్లీ సీఎం చేసుకునేలా ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలన్నారు. కులాలు, మతాలు అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందించి పేదల మోములో చిరునవ్వులు పూయించిన జగనన్నను రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే... పేదలందరికి మంచి జరగాలంటే... జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు.పేదల ముంగిట్లోకి వచ్చిన సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలన్నదే మన ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,వైసీపీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్ డి ఎ కూటమితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

### - బీజేపీ నాయకులు కృష్ణారావు




అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్ డి ఎ కూటమితోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కృష్ణా రావు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమితోనే మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రానికి అమరావతి రాజధాని కావాలన్నా, మార్కాపురం జిల్లా కావాలన్నా, వెలిగొండ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసి రైతులకు ఆర్ఆర్ ప్యాకేజీ వెంటనే ఇస్తామని ప్రతి సభలో కాబోయే ఎన్డీఏ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే తెలిపారని ఆయన తెలియజేశారు. మార్కాపురం చెరువుని మంచినీటి వసతికి కల్పించే విధంగా మార్కాపురం పట్టణంలో ప్రతి ఇంటికి సాగర్ జలాలు సరఫరా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం 60 కోట్లు రూపాయలు మంజూరు చేసిందని వాటన్నిటిని సక్రమంగా ఖర్చు పెట్టాలంటే ఎన్ డి ఏ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. మార్కాపురం ప్రాంతంలో కొందరు రాత్రి వేళల్లో కరపత్రాలు పంచుతూ బిజెపి పైన దుష్ప్రచారం చేస్తున్నారని వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తామని విలేకరుల సమావేశంలో ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంతల కృష్ణ, దేవిశెట్టి చంద్రశేఖర్, మద్దెల లక్ష్మి, గాయం లక్ష్మీరెడ్డి, కిలారి శ్రీనివాస చౌదరి భరత్ రెడ్డి,ఎస్కే వలి, ఎం. వాసవి ప్రియ,ఎస్. వెంకటేశ్వర రెడ్డి, కేకే మెట్ల ప్రసన్న టీ సురేష్, లింగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కంభం లో కూటమికి మద్దతుగా

# ఆర్య వైశ్యుల ప్రచారం



అగ్ని న్యూస్,కంభం: కంభం లో కూటమికి మద్దతుగా ఆదివారం ఆర్య వైశ్యులు ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రచారంలో భాగంగా ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డినీ, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి ఓటు వేసి వేయించి అందరూ సహకరించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## తెదేపా ఎన్ ఆర్ ఐ విభాగ ప్రచార సభ్యులుగా సయ్యద్ రఫి



అగ్ని న్యూస్,కంభం: గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎన్ ఆర్ ఐ విభాగ ప్రచార కార్యదర్శి గా మైనారిటీ నాయకుడు సయ్యద్ రఫీ నీ నియమించడం జరిగింది. నియోజకవర్గం లోని మైనారిటీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్ రెడ్డి నీ, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

## కాటూరివారిపాలెంలో విఘ్నేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని కాటూరివారిపాలెం గ్రామం లోని ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి ,కందుల రోహిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు, కాటూరివారిపాలెం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బొలెరో వాహనంతో గిద్దలూరు నుంచి కంభంకు తరలిస్తున్న సిమెంట్ కంకర్ మిక్సర్ మిషన్ బొలెరో వాహనం నుంచి విడిపోవడం వల్ల రెండు ద్విచక్ర వాహనాలు సిమెంట్ కంకర్ మిక్సర్ మిషన్ ను ఢీకొట్టాయి.ఈ సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.గాయపడ్డ వారిని స్థానిక గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. క్షతగాత్రులలో ముగ్గురు కంభం మండలానికి చెందిన సర్వేయర్లు నాగార్జున రెడ్డి, కాశిరెడ్డి,వినయ్ కుమార్ గా పోలీసులు గుర్తించారు. వీరు ఎన్నికల విధులలో పాల్గొనేందుకు గిద్దలూరు కు వచ్చి తిరిగి కంభం వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy



# మండలంలో వైకాపా అభ్యర్థి తాటిపర్తి నేడు ప్రచారం

అగ్ని న్యూస్,పెద్దారవీడు: పెద్దారవీడు మండలంలోని 9 గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఉదయం

1. గుండంచర్ల,
2. కలనూతల ( టిఫిన్)
3. సుంకేసుల
4. పుచ్చకాయల పల్లి

మధ్యాహ్నం

5. మండల కేంద్రం పెద్దరవీడు (లంచ్)
6. బద్వీడు

సాయంత్రం

7. వై డి పాడు ( డిన్నర్)
8. రామాయపాలెం
9. సానికవరం

ఆయా పంచాయతీలలో ప్రచార కార్యక్రమం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు.

# పుల్లల చెరువు మండలం లో భాగ్యసీమ చౌదరి ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గం లోని పుల్లలచెరువు మండలం పాతచెరువుతాండా పంచాయితీలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమ చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్.జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్ కి ఒక ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పొదలకొండ పల్లె లో కల్పనా రెడ్డి ప్రచారం



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని పొదల కొండపల్లి గ్రామం లో ,చిన్న పల్లె లో వైఎస్ఆర్ పార్టీ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి,భార్య కల్పనా రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మి ,మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలికొండ పల్లె గ్రామం, కిష్టం రాజు పల్లె, గుర్రాల పేట, పొట్టి రెడ్డి పల్లె గ్రామాల లోని ప్రతి గడపకు వెళ్లి ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించవలసిందిగా కోరారు . ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్ ఇస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం గా చేసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు ,రాజీనామా చేసిన వాలంటీర్లు ,గృహ సారథులు , రాజుపాలెం సర్పంచ్ చే రెడ్డి రంగస్వామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# గుండా రెడ్డి ఆధ్వర్యంలో గొబ్బూరు లో వార్ వన్ సైడ్...!





అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని గొబ్బూరు గ్రామంలో టిడిపికి వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి భారీ షాక్ ఇచ్చారు.ఏకంగా గ్రామంలో వైసీపీలోకి 46 టిడిపి కుటుంబాలు చేరడంతో గొబ్బురు లో వైసిపి జెండా రెపరెపలాడింది..టిడిపి మీద నమ్మకం లేక వైఎస్ఆర్ సీపీలోకి 46 కుటుంబాలు చేరడంతో మొదలే వైసీపీకి అనుకూలమైన గొబ్బూరు గ్రామం నుండి భారీ వలసలు రావడంతో మరింత వైసిపి పుంజుకుందని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు.విషయానికొస్తే పెద్దారవీడు మండలం గొబ్బూరు ఎస్సీ పాలెం 30 కుటుంబాలు, 16 బీసీ కుటుంబాలు గోబ్బురు గ్రామానికి చెందిన 46 కుటుంబాలు వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల కాశయ్య, తాళ్ల బాల రాజు ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి లోకి చేరారు. యర్రగొండపాలెం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వైసీపీలోకి చేరారు.వారికి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తగిన గౌరవం కల్పిస్తామని తాటిపర్తి చంద్రశేఖర్ ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ లో చేరిన వారిలో డి, శ్యామ్ ,డి, ఇసాక్, యం మరియ బాబు,యం. చంద్రయ్య, జి.ఆవులయ్య, ఏసేబు,డి. దానమయ్య, యస్. నాగరాజు,పాపయ్య, నాగయ్య, డేవిడ్, ఆమోస్, వేదాంతం, రాఘవ, యోబు,రాజేష్,లూకయ,నాగేష్, దావీదు, పిచ్చయ్య, జోసఫ్ ,బుడ్డి, ఇజ్రాయిల్, చిన్ని, యోహాన్, ఇమ్మానియేల్, శ్రీను, పవన్ కుమార్, రవి ప్రసాద్, కోనంగి శివరాజు,తాళ్ల శీనుతాళ్ల సాయి,నల్లపాటి ఆదినారాయణ,ఇసాక్చిన్న ఇస్సాక్, శ్రీను,సిద్దు, చిన్న ఎల్లయ్య ఎల్లయ్య, హసన్, రాజా వలి, రసూల్, గురవయ్య,బి. గురవయ్య,రామారావు, రామయ్య లు ఉన్నారు.

# జగన్ గెలుపు పేద ప్రజల గెలుపు



**- ఎమ్మార్పీఎస్ నేత బ్రహ్మయ్య మాదిగ**

అగ్ని న్యూస్, మార్కాపురం: జగన్ గెలుపు పేద వర్గాల గెలుపు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. ఆదివారం మార్కాపురం వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని బ్రహ్మయ్య మాదిగ అన్నారు. మాటిస్తే నిలబడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, క్రైస్తవులు జగన్ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా మాట ఇచ్చి మాట తప్పారని, బిజెపి పదేళ్ల పాలనలో అర్ధ రూపాయి ఖర్చు కానీ వర్గీకరణను చట్టం పార్లమెంటులో ప్రవేశ పెట్టకుండా సుప్రీంకోర్టుకు తోసి వేశారన్నారు. ప్రధాని మోదీ మాదిగలతో కలిసి పని చేస్తామని చెప్పడం మాదిగలను నమ్మించి నిట్టనిలువునా గొంతు కోసినట్లేనని విమర్శించారు. చంద్రబాబు మాదిగలకు పెద్ద మాదిగగా ఉంటానని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శించారు. మందకృష్ణను, చంద్రబాబును, బిజెపి లను నమ్మే పరిస్థితులు లేవని తెలిపారు. జగన్ గెలిస్తే మాదిగలు అభివృద్ధి చెందుతారని,ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, కె.పి నాగార్జున రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ పానుగంటి షాలెం రాజ్ ,రాష్ట్ర నాయకులు మందాడి పీటర్ మాదిగ, మైనార్టీ నాయకులు ఉస్మాన్ భాష,మండల అధ్యక్షుడు దారి వేముల రమేష్, వైసిపి మహిళా నేత ఆదిమూలపు రోజ్ లీడియా, జయమ్మ, ప్రియాంక ఆనంద్, విజయ్, నాగరాజు, యేసు, రత్నం, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు విడుదల అశోక్, మోసే, త్రిపుర, చిన్న పాల్గొన్నారు.




# రంజిత్ ఆపరేషన్ కు స్పందిస్తున్న దాతలు

అగ్ని న్యూస్, మార్కాపురం: ఇటీవల కాలంలో ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న రంజిత్ కుమార్ విషయం తెలిసిందే. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ డబ్బులు లేక సహాయం చేసేవారు లేక ఇబ్బంది పడుతున్నటువంటి తరుణంలో పలువురు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందచేస్తున్నారు.ఆదివారం మద్దెల విజయ్ కుమార్ వారి మిత్రుల సహాయంతో రంజిత్ కుమార్ కి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఇలాగే నిత్యం దాతలు ముందుకు వచ్చి రంజిత్ ఆపరేషన్ కు అవసరమైనటువంటి మొత్తాన్ని అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. దాతలు రంజిత్ 9885010704, లక్ష్మి 6300733650 నెంబర్లకు ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించగలరని మనవి చేసుకుంటున్నారు.



# టీడీపీ అబద్ధపు మేనిఫెస్టోను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు





## - అన్ని వర్గాల సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

## - కొమరోలు ఎన్నికల ప్రచారంలో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు

అగ్ని న్యూస్, కొమరోలు: ఆచరణకు సాధ్యం కాని హామీలతో టీడీపీ చెప్తున్న అబద్ధపు మేనిఫెస్టోను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కొమరోలు టౌన్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా పట్టణంలోని సాయిబాబా టెంపుల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ప్రజలకి ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడు అండగా ఉంటానని, మీ ఆశీర్వాదం అందించండని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొమరోలు టౌన్ మెయిన్ బజార్ మీదుగా కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించి వ్యాపార సముదాయాల యజమానులను కలుసుకొని నవ రత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. జగనన్న హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేయటం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు చేసిన అరాచకాలను గుర్తు ఉంచుకోవాలన్నారు. తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని,ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాను గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భారీగా అభిమానులు పాల్గొన్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)